జంగా ఇంటింటి ప్రచారంపై నాయిని వర్గీయులు దాడి

- ప్రచారాన్ని నిలిపివేయాలంటూ అడ్డగింత
- లొల్లి ముదురడంతో జంగా అనుచరుడు అర్షం అశోక్‌పై దాడికి యత్నం

హనుమకొండ సిటీ, అక్టోబర్ 5 : డీసీసీబీ మాజీ చైర్మన్ జంగా రాఘవరెడ్డి ఇంటింటి ప్రచారాన్ని నిలిపివేయాలంటూ పెద్దమ్మగడ్డలో గురువారం రాత్రి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నాయిని రాజేందర్‌రెడ్డి వర్గీయులు, జంగా వర్గంపై దాడికి యత్నించారు. గత కొంత కాలంగా వరంగల్ పశ్చిమ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిని నేనంటే..నేను అంటూ జంగా, నాయిని పోటాపోటీగా డివిజన్‌లలో ర్యాలీలు తీస్తూ, ఘర్షణలకు దిగుతూ ఒకరిని ఒకరు దూషించుకుంటూ పార్టీ ప్రతిష్టను బజారుకీడుస్తున్నారు. తాజాగా మరోసారి గురువారం పెద్దమ్మగడ్డలో అదే సీన్ చోటుచేసుకుంది. జిల్లా అధ్యక్షుడిని కాదంటూ డివిజన్‌లో ప్రచారాలు ఎలా నిర్వహిస్తావని నాయిని అనుచరుడిగా చెప్పుకుంటున్న రాజు, మరి కొంత మంది పెద్దమ్మగడ్డలోని జంగా ఇంటింటి ప్రచారాన్ని అడ్డుకున్నారు. దీంతో రెండు వర్గాల మధ్య తోపులాట జరిగింది. పోలీసులు అక్కడికి చేరుకుని శాంతింపజేసినట్లు స్థానికులు తెలిపారు. తోపులాటలో స్వల్పంగా గాయపడ్డ పద్మాక్షి కాలనీకి చెందిన జంగా అనుచరుడు అర్షం అశోక్ హనుమకొండ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు సమాచారం. ఈ సందర్భంగా జంగా రాఘవరెడ్డి మీడియాతో మాట్లాడుతూ పార్టీ అధ్యక్షుడిగా ఉండి పార్టీ కార్యక్రమాలను అడ్డుకోవడం బాధాకరమన్నారు. దాడులు చేసుకుంటూపోతే అమాయకంగా చూసుకుంటూ ఉండేవారెవరూ లేరని పరోక్షంగా నాయిని రాజేందర్‌రెడ్డిని హెచ్చరించారు.

కానిస్టేబుల్ ఫలితాల్లో అయాన్ ఇనిస్టిట్యూట్ ప్రతిభ

హనుమకొండ చౌరస్తా, అక్టోబర్ 5 : కానిస్టేబుల్ ఫలితాల్లో హనుమకొండలోని అయాన్ ఇనిస్టిట్యూట్‌కి చెందిన జీ సాయికృష్ణారెడ్డి 200మార్కులకుగాను 145మార్కులు సాధించి టాపర్‌గా నిలిచినట్లు అయాన్ ఇనిస్టిట్యూట్ చైర్మన్ మొహమ్మద్ అన్వర్ తెలిపారు. అంతేకాకుండా ఇనిస్టిట్యూట్ నుంచి రాష్ట్రంలో అత్యధికంగా ఇప్పటివరకు 180కి పైగా విద్యార్థులు ఉద్యోగాలు సాధించినట్లు, ఇంకా ఈ సంఖ్య చాలా పెరుగుతుందని తెలిపారు. ఈ స్థాయి ఫలితాలు సాధించడం చాలా గర్వంగా ఉందన్నారు. ఈ స్థాయి ఫలితాలు అందించిన విద్యార్థులకు వారికి బోధించిన అయాన్ ఫ్యాకల్టీ టీంకి, విద్యార్థుల తల్లితండ్రులకు ఈ సక్సెస్ అంకితం చేస్తున్నట్టు అన్వర్ తెలిపారు.

శాయంపేట : సూరంపేటలో బొడ్డెమ్మ ఆడుతున్న మహిళలు, చిన్నారులు

బొడ్డెమ్మకు వేళైంది

- గ్రామాల్లో వేడుకలు షురూ
- ఆడిపాడిన మహిళలు

శాయంపేట/హనుమకొండ చౌరస్తా, అక్టోబర్ 5 : తెలంగాణ ఆడపడుచుల సంప్రదాయ పండుగ బొడ్డెమ్మకు వేళైంది. గురువారం శాయంపేట మండలంలోని పలు గ్రామాల్లో మహిళలు, యువతులు ఉత్సాహంగా బొడ్డెమ్మ వేడుకలను షురూ చేశారు. మండలంలోని సూరంపేట హనుమాన్ దేవాలయ ప్రాంగణంలో మహిళలు బొడ్డెమ్మను ప్రారంభించారు. హనుమకొండ కుమార్‌పల్లిలోని యూత్‌భవన్‌లో మహిళలు, యువతులు, పిల్లలతో గురువారం బొడ్డెమ్మ సందడి నెలకొంది. పుట్టమన్నుతో తొమ్మిదంతస్తుల బొడ్డెమ్మను తయారు చేసి పీటపై పెట్టి పూలు పెట్టి పూజించి బొడ్డెమ్మను కొలిచారు. మహిళలు, యువతులు, చిన్నారులు కొత్త బట్టలు ధరించి బొడ్డెమ్మ దగ్గరికి చేరుకుని బొడ్డెమ్మ..బొడ్డెమ్మాకోల్ అంటూ పాటలు పాడారు. ఆటపాటలతో బొడ్డెమ్మను కొలిచారు. 9రోజులపాటు బొడ్డెమ్మను కొలుస్తామని చెప్పారు. ఈనెల 13వరకు బొడ్డెమ్మను ఆడుకుని నిమజ్జనం చేస్తామని చెప్పారు. దీంతో గ్రామాల్లో బతుకమ్మ సందడి మొదలైంది. 14న బతుకమ్మ పండుగ ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభం అవుతుంది. తొమ్మిది రోజులపాటు బొడ్డెమ్మ ఆ తర్వాత తొమ్మిది రోజులు బతుకమ్మను మహిళలు కొలుస్తారు. ఎలాంటి విగ్రహాలు లేని పూలను పూజించే బొడ్డెమ్మ, బతుకమ్మలు తెలంగాణ మహిళలకు ప్రత్యేకం. ప్రపంచంలోనే ఎక్కడా పూలను పూజించే పండుగ లేదు. ఈ క్రమంలో పలు రకాల పూలను తెచ్చి కొలుస్తుంటారు. ఇప్పటి నుంచి బతుకమ్మ వరకు గ్రామాల్లో సందడి వాతావరణం నెలకొంటుంది. శాయంపేట బొడ్డెమ్మ వేడుకల్లో అడుప రాణి, పుష్పమ్మ, శ్రీలత, వజ్ర, రజిత పాల్గొన్నారు.

హనుమకొండ కుమార్‌పల్లిలోని యూత్‌భవన్‌లో బొడ్డెమ్మ ఆడుతున్న మహిళలు

అన్వేష్ కుంభకోణంపై పోలీసుల ఆరా

బల్దియాలోని పలు సెక్షన్‌లలో సిబ్బందిని విచారిస్తున్న పోలీసులు

వరంగల్, అక్టోబర్ 5 : బల్దియా సీనియర్ అసిస్టెంట్ అన్వేష్ కమిషనర్ సంతకం ఫోర్జరీతో బోగస్ ఫైళ్లు సృష్టించి రూ.2.31కోట్లు కుంభకోణం చేయడంపై పోలీసులు బల్దియాలో రోజుకో విభాగంలో విచారణ చేస్తున్నారు. ఫైళ్లు జీ2 సెక్షన్ ద్వారా వెళ్లినట్లు ఉండటంతో టౌన్ ప్లానింగ్ సెక్షన్‌కు వెళ్లిన పోలీసులు సెక్షన్‌లోని ఉద్యోగులను ప్రశ్నించినట్లు సమాచారం. ఫైళ్లు విషయంపై ఆరా తీశారు. అయితే అక్కడ పనిచేస్తున్న ఉద్యోగులు మాత్రం ఫైళ్లు సెక్షన్ నుంచి వెళ్లలేదని చెప్పినట్లు సమాచారం.

అంతకు ముందు అకౌంట్ సెక్షన్‌కు వెళ్లిన పోలీసులు అక్కడ పనిచేస్తున్న కింది స్థాయి సిబ్బందిని ప్రశ్నించినట్లు సమాచారం. అకౌంట్ సెక్షన్‌లో ఏం జరుగుతోందని పోలీసులు ఆరా తీసినట్లు తెలుస్తోంది. కుంభకోణం వెగులు చూసినప్పటి నుంచి ప్రతి రోజూ పోలీసులు బల్దియాకు వస్తుండటం హాట్ టాపిక్‌గా మారుతోంది. ఇప్పటికే అన్వేష్‌ను విచారణ నిమిత్తం కస్టడీకి అప్పగించాలని మట్టెవాడ పోలీసులు పిటిషన్‌పై నేడు విచారణ జరిగే అవకాశం ఉన్నట్లు పోలీసు వర్గాలు తెలిపాయి.

అంబేద్కర్ విగ్రహం ఎదుట మతాంతర వివాహం

కమలాపూర్‌లో మతాంతర వివాహం జరిపిస్తున్న బైరి నరేశ్

కమలాపూర్, అక్టోబర్ 5 : మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మతాంతర వివాహం సామాజిక ఉద్యమ కారుడు బైరి నరేశ్ గురువారం జరిపించారు. సంగారెడ్డి జిల్లాకు చెందిన మహమ్మద్ సానియా, బానోత్ నరేశ్‌నాయక్‌లు ఏడేళ్లుగా ప్రేమించుకుంటున్నారు. సానియా, నరేశ్‌నాయక్‌లు మేజర్‌లు అయినప్పటికీ మతాలు వేరుకావడంతో తల్లిదండ్రులు పెళ్లికి నిరాకరించారు. సానియాకు మరొకరితో వివాహం జరిపించేందుకు సంబంధాలు చూస్తుండటంతో ఇంట్లో నుంచి పారిపోయారు. బంధువులు, స్నేహితులు సహకరించకపోవడంతో చనిపోవాలని నిర్ణయించుకున్నారు. విషయం తెలుసుకున్న సామాజిక ఉద్యమకారుడు బైరి నరేశ్ ఇరువురిని చేరదీసి తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చి కమలాపూర్ అంబేద్కర్ విగ్రహం వద్ద పెళ్లి జరిపించారు. మతాంతర వివాహం చేసుకున్న వారికి ప్రభుత్వం రక్షణ కల్పించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు పుల్ల శ్రీనివాస్, వంకాయల శేఖర్, పుల్ల పున్నంచందర్, శనిగరపు జనార్దన్, పుల్ల శోభన్, నరిగే ఓదెలు, రాజేశ్, యశ్వంత్, రాజేందర్ తదితరులున్నారు.

8న ఆర్ట్స్ కళాశాలలో 'నేలకొండ భగవత్ కేసరి' చిత్ర ట్రైలర్ విడుదల

హనుమకొండ, అక్టోబర్ 5 : ఈ నెల 8వ తేదీ హనుమకొండ సుబేదారిలోని ఆర్ట్స్ కళాశాల మైదానంలో నేలకొండ భగవత్ కేసరి చిత్ర ట్రైలర్ విడుదల కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు అఖిల భారత నందమూరి బాలకృష్ణ అభిమాన సంఘం కన్వీనర్ జీఎల్ శ్రీధర్ తెలిపారు. ఆదివారం సాయంత్రం 5గంటలకు జరుగనున్న ఈ కార్యక్రమంలో హీరో బాలకృష్ణ, హీరోయిన్ కాజల్, శ్రీలీల, దర్శకుడు అనిల్‌రావిపూడి, చిత్ర యూనిట్ సభ్యులు పాల్గొంటారని తెలిపారు. అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

కానిస్టేబుల్స్ ఫలితాల్లో 'రామప్ప' ప్రభంజనం

శ్రీలతను అభినందిస్తున్న చంద్రమోహన్‌గౌడ్

హనుమకొండ చౌరస్తా, అక్టోబర్ 5 : తమ అకాడమీ ద్వారా 2006 నుంచి వేలాది ఉద్యోగాలు సాధిస్తున్నట్లు రామప్ప అకాడమీ చైర్మన్ ఐలి చంద్రమోహన్‌గౌడ్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ 2022 నోటిఫికేషన్ ఫలితాల్లో వరంగల్ టాపర్‌గా నర్సంపేటకు చెందిన గిన్నె శ్రీలత నిలిచిందన్నారు. వరంగల్ కమిషనరేట్ పరిధిలో 666 పోలీసుఉద్యోగాలు ఉండగా 400పైగా రామప్ప అకాడమీ కైవసం చేసుకుందని, స్టేట్‌లో సుమారు 900పైగా ఉద్యోగాలు రామప్ప విద్యార్థులు కైవసం చేసుకున్నారని ఆయన తెలిపారు. ఉద్యోగ అర్హత పొందిన విద్యార్థులను ఆయన అభినందించారు. రోహిత్, రాజు, మధు, వాణి, కోటి, ప్రవీణ్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★I, the undersigned **MOHAMMAD SHAMSHAD** (New Name), previously called **SHAMSHAD BANU** (Old Name), R/o. H.No. 16-11-449/4/A, Chintal, Near Rajadhani Functional Hall, Warangal City & Dist. -506002, T.S, India, and solemnly declar.
NTW-13447

CHANGE OF NAME

★I. the undersigned **VENISHETTY MANJULA** (New Name), previously called **R MANJULA DEVI** (Old Name), R/o. H.No.4-5-30, Kumarpally Market, Hanamkonda, Hanmakonda Dist.- 506001, T.S, India, and solemnly declare.
NTW-13446

WANTED

jobs Apply Now!

★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-310380

SHUTTERS FOR RENT

★నిర్మల మాల్ నందు 12, 13 నెంబర్లు కలిగిన రెండు షటర్లు పొడుగు-20, వెడల్పు-24 గా ఉన్నవి. కిరాయికి ఇవ్వబడును. సంప్రదించండి K.Naveen, 6304966225, 9912819164.
NTW-315335

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
అతి తక్కువ ఖర్చు
అత్యధిక ప్రచారం

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA	WARANAGAL
9182777563	9182777556
9182777618	9182777557
9182777213	9182777558

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా సమస్త జనులకు తెలియజేయునది ఏమనగా నా క్లయింట్ అయిన **శ్రీ వడ్డేపల్లి కృష్ణతేజ గారు**, S/o. నరేందర్, Age: 29 సం॥లు, వృత్తి: సాఫ్ట్‌వేర్ ఇంజనీర్, నివాసం: ఇ.నెం: 1-1-11, చైతన్యపురి, కాజీపేట్, హన్మకొండ జిల్లా. అన్నదమ్ములు అయినటువంటి **పుట్ల రమేష్** Age: 47 సం॥లు, **పుట్ల కుమారస్వామి**, వయస్సు: 40 సం॥లు, S/o. వెంకటయ్య గార్లకు చెందిన వ్యవసాయ భూమిని 2-1/2 గుంటలు (పట్ట్ల పాస్‌బుక్ నెంబర్: T21020010345 (ఖాతా నెంబర్ - 471), సర్వే నెంబర్: 536/C1/1 ఖరీదు చేసుకొనుటకు ఒప్పందంగా, పుట్ల రమేష్ గారిని (పట్ట్ల పాస్‌బుక్ నెంబరు: T21020010346) (ఖాతా నెంబర్ - 472) సర్వే నెంబర్ 542/B, 543 లో 10 గుంటలు భూమిని ఖరీదు చేసుకొనుటకు ఒప్పందంగా కొంత ధనమును బయానాగా చెల్లించియున్నారు. షెడ్యూల్ దాఖలా ఆస్తి విషయమై నా క్లయింటు చేయు లావాదేవీపై ఎవరికైనను ఎటువంటి అభ్యంతరములు, ఆక్షేపణలు గానీ మరియు క్లయిమ్‌లు గానీ ఉన్నయెడల నేటి నుండి ఏడు(7) రోజులలో క్రింది అడ్రస్‌కు లిఖితపూర్వకంగా తగు సాక్ష్యాధారాలతో తెలియజేయగలరు. లేని యెడల షెడ్యూల్ దాఖలా ఆస్తి విషయమై నా క్లయింట్ చేయు లావాదేవీపై ఎవ్వరికీ ఎటువంటి అభ్యంతరములు గానీ, ఆక్షేపణలు గానీ మరియు క్లయిమ్‌లు గానీ లేవని భావించి సదరు లావాదేవీని సంపూర్ణంగా గావించెదరు. తదుపరి చేయు ఎటువంటి అభ్యంతరములు గానీ, ఆక్షేపణలు గానీ మరియు క్లయిమ్‌లకు గాని చెల్లవు అని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

షెడ్యూల్ ఆస్తి 1 : హనుమకొండ జిల్లా, ధర్మసాగర్ మండలం, నారాయణగిరి గ్రామంలో గల సర్వే నెం. 536/C1/1 లో 2-1/2 గుంటలు, బందకు సంబంధించినది. 542/B, 543 లో 10 గుంటలు మొత్తం విస్తీర్ణం: 12-1/2 గుంటలు. భూమి హద్దులు: **తూర్పు:** పుట్ల రమేష్, **పడమర:** పుట్ల రమేష్, **ఉత్తరం:** పుట్ల రమేష్, **దక్షిణం:** గొదుగు రమేష్.

షెడ్యూల్ ఆస్తి 2: బందకు సంబంధించిన 2-1/2 గుంటల భూమి హద్దులు: **తూర్పు:** పుట్ల రమేష్, **పడమర:** పుట్ల సుందర్శన్, **ఉత్తరం:** పుట్ల కుమారస్వామి, **దక్షిణం:** వడ్డేపల్లి కృష్ణతేజ, పుట్ల సుందర్శన్.

Sd/-, **Prashanth Reddy Yasadi**
Advocate M.C.A., LL.B.
H.No: 35-6-775, 2nd Floor,
T.V. Tower Colony, Hanamkonda.
Mobile: 7386698500

VAAGDEVI
INSTITUTE OF MANAGEMENT SCIENCES
Approved by AICTE, New Delhi and Affiliated to KU, Warangal
Khammam Road, Bollikunta, Khila Warangal (Mandal),Warangal-506 005, Telangana State

ADMISSION NOTIFICATION FOR MBA B-CATEGORY SEATS

Candidates seeking admission in to **MBA** course under B-Category seats for the **academic year 2023-24** should apply in the prescribed application form available in the college website or college office on all working days. Last date for submission of application is **05:00pm on 09.10.2023**. Admissions will be made as per the guidelines issued by the Secretary, TSCHE.

Date:06.10.2023 Sd/- Director

CET Code: VGIM 8886536969, 8297376969